క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

త్రిపురారం : మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో గురువారం అంతరాయ ఏర్పడుతుందని ఏఈ బాలునాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ టౌన్ ఫీడర్ ఏబీ స్విచ్ వర్క్ అలాగే నిడమనూరు మండలంలోని ముకుందాపురం 11 కేవీ ఇండస్ట్రీయల్ ఫీడర్ లైన్‌కు తగులుతున్న చెట్లను తొలగించేందుకు టౌన్ పరిధిలో గురువారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా బంద్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మున్సిపల్ వాటర్ వర్క్, వరి పరిశోధన స్థానం, కృషి విజ్ఞాన కేంద్రం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలతో పాటుగా గృహ, వాణిజ్య, పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

జీరో అకౌంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి : పాఠశాలల విద్యార్థులు ఎస్‌బీఐ జీరో అకౌంట్‌లను సద్వినియోగం చేసుకోవాలని కొండమల్లేపల్లి ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ పేర్కొన్నారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులకు ఆయన జీరో అకౌంట్ ఖాతాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు మల్లెల జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు, నజీరుద్దీన్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మనీశ్ తివారికి నివాళి



నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : కశ్మీర్ లోయలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన హైదరాబాద్‌కు చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి మనీశ్ తివారికి బుధవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ పకృతి అందాలను వీక్షించడానికి వచ్చిన పర్యటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్, మునుకుంట్ల సైదులు, శరత్, వంశీ, సందీప్ వీరరాజు, జగన్, శ్రీనివాస్, వెంకటేష్, సతీష్, నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

జానారెడ్డిని విమర్శించే అర్హత భగత్‌కు లేదు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : నియోజకవర్గ అభివృద్ధి కోసం నలభై ఏళ్లుగా ఆహర్నిషలు కృషి చేస్తున్న జానారెడ్డి కుటుంబాన్ని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కు లేదని హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు బద్దెల వెంకన్న, మల్లయ్య, సాలయ్య, అక్రం, వెంకన్న, భాస్కర్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ : ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి భైరం దయానంద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకొని ఆయన మాట్లాడారు. గత తొమ్మిది వారాల నుంచి కూలీలకు డబ్బులు అందించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం కూలీ డబ్బులు అందించి ఆదుకోవాలన్నారు. అదే విధంగా పనిచేసే చోట కూలీలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల ఉపాధ్యక్షుడు సుబాని, నాయకులు, కూలీలు ఉన్నారు.

ఇంటర్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



జటావత్ అఖిల 992 (బైపీసీ)

మిర్యాలగూడ : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్ బీసీ గురుకుల కళాశాల విద్యార్థినులు 82శాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభను కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.ఉమాదేవి బుధవారం తెలిపారు. తుమ్మడం కళాశాల విద్యార్థిని జటావత్ అఖిల సీనియర్ బైపీసీ విభాగంలో 992 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంకు, దామరచర్ల కళాశాలకు చెందిన విద్యార్థిని కె.నవ్యశ్రీ జూనియర్ ఎంపీసీ విభాగంలో 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి రెండో ర్యాంకును సాధించిందన్నారు. అదేవిధంగా సీనియర్ బైపీసీలో గౌతమి 981, పూజిత 971, ఎంపీసీలో హన్సిక 986, రేవతి 986, సీఈసీలో మల్లిక 910 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ముందస్తు చెల్లింపు అంతంతే!

- మున్సిపాలిటీలో ఆస్తిపన్ను 5.61శాతమే వసూలు
- 30వ తేదీతో ముగియనున్న ఐదుశాతం రాయితీ గడువు
- సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్న అధికారులు



మిర్యాలగూడ మున్సిపాలిటీ కార్యాలయం

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో ఆస్తి పన్ను ముందస్తు చెల్లిస్తే ఐదు శాతం రాయితీ కల్పించింది. అయితే ఆ గడువు ఈనెల 30వ తేదీతో ముగియనుంది. గత ఆర్థిక సంవత్సరంలో బకాయిలపై 90శాతం రాయితీ కల్పించినప్పటికీ ఆశించినంత వసూలు కాలేదు. అదే విధంగా ప్రభుత్వం ఈ నెల 30వ తేది వరకు ఆస్తీ పన్నుల వసూళ్లపై 5శాతం రాయితీని కల్పిస్తూ మరో సారి అవకాశాన్ని కల్పించింది. అందుకు ఆరు రోజులు మాత్రమే మిగిలింది. మున్సిపాలిటీలో 2025–2026 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలతో కలుపుకొని రూ.22.43కోట్లు కాగా ఇప్పటి వరకు రూ.1.25కోట్ల వరకు వసూలు చేసింది. ఇంకా వసూలు కావాల్సింది రూ.21.17కోట్లు ఉంది. ప్రస్తుతం ఇప్పటి వరకు మున్సిపాలిటీలో 5.61శాతం మాత్రమే ఆస్తి పన్ను వసూలైంది.

ఆస్తి పన్ను ఆదాయమే కీలకం

మున్సిపాలిటీలో ఆస్తి పన్ను ఆదాయయే కీలకం.ఈ ఆదాయంతోనే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగుల వేతనాలను చెల్లిస్తున్నారు. నీటి సరఫరా, వీధి దీపాలు, కార్యాలయాలు, వాహనాల నిర్వహణ, విద్యుత్ బిల్లులు, పైపులైన్ల లీకేజీలు, బ్లీచింగ్, సున్నం, క్రిమి సంహారక మందుల కొనుగోళ్లు, పారిశుద్ధ్య కార్మికుల పరికరాల కొనుగోలు చేస్తుంటారు.అయితే మున్సిపాలిటీలో 48వార్డులుండగా ఆస్తి పన్ను వసూళ్లను మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ ఆధ్వర్యంలో ఆర్ఓ జ్ఞానేశ్వరీ పర్యవేక్షణలో ఇద్దరు ఆర్ఐల సహకారంతో ఆరుగురు బిల్ కలెక్టర్లతో పాటు వార్డు ఆఫీసర్లు బృందాల ద్వారా ఆస్తి పన్ను వసూలు చేసేందుకు ప్రత్యేక చర్యలను చేపట్టింది.

వందశాతం పూర్తి చేయాల్సిందే

మున్సిపాలిటీలో ఐదు శాతం రాయితీతో ఈనెల 30వ తేదీ వరకు వందశాతం పన్ను వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ ఇప్పటికే ఆదేశాలను జారీ చేశారు. పన్నుల వసూళ్లలో కఠినంగా వ్యవహరించాలని బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లతో పాటు మున్సిపల్ రెవెన్యూ విభాగం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వార్డుల్లో గల్లీగల్లీకి తిరుగుతున్నప్పటికీ ప్రజల నుంచి స్పందన లేకపోవడంతో అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదని ఆందోళన చెందుతున్నారు. మొండి బకాయిదారులు ఉంటే వారికి వెంటనే రెడ్ నోటీసులను కూడా జారీ చేస్తున్నారు. ప్రభుత్వం మార్చి, ఏప్రిల్ మాసంలో రాయితీలకు అవకాశాలను కల్పిస్తున్నప్పటికీ ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవడంలో కొంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వీడీ ఈనెల చివరి వరకు వంద శాతం వసూలు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలను జారీ చేస్తున్నారు.

పన్నులు చెల్లించి సహకరించాలి



మున్సిపాలిటీలోని ఆస్తి పన్ను ప్రజలు సకాలంలో చెల్లించి మున్సిపల్ సిబ్బందికి అన్ని విధాలుగా సహకరించాలి. ఈ నెల 30వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో పన్నులు వసూలు చేసేందుకు తమ వంతుగా కృషి చేస్తాం. ఇప్పటికే మొండి బకాయిదారులకు రెడ్ నోటీలను కూడా జారీ చేశాం. నోటీసుకు స్పందించకుండా మున్సిపాలిటీ యాక్టు ప్రకారం కఠిన చర్యలను తీసుకుంటాం.

– మహ్మద్ యూసుఫ్, కమిషనర్, మిర్యాలగూడ

వేసవి సెలవుల్లోనూ బడిబాట చేపట్టాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



జూమ్ మీటింగ్‌లో ఎంఈఓ, ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : వేసవి సెలవుల్లోనూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా బడి బాట కార్యక్రమం చేపట్టాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో ఆయన బుధవారం జూమ్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం బడిబాట కార్యక్రమం షెడ్యూల్ విడుదల చేయనప్పటికీ వారం రోజులుగా విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులను ఒప్పించి నమోద్ చేయిస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. అదే స్ఫూర్తితో అంగన్‌వాడీల నుంచి ఐదేళ్లు నిండిన విద్యార్థుల జాబితా సేకరించి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించడానికి తల్లిదండ్రులను ఒప్పించే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగుతులు, మౌలిక వసతులు, కంప్యూటర్ ల్యాబ్‌ల గురించి తల్లిదండ్రులకు వివరించి ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించే విధంగా కృషి చేయాలన్నారు. నిరుపేద, అట్టడుగు వర్గాల విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, ఉపాధ్యాయులందరు ఉద్యోగ బాధ్యతతోపాటు సామాజిక బాధ్యతగ స్వీకరించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు బాలాజీనాయక్, లక్ష్మణ్‌నాయక్, వరలక్ష్మీ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధనకుంట శిఖం భూమిపై విచారణ



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ రమణారెడ్డి

డిండి : డిండి గ్రామపంచాయతీ పరిధిలోని 14వ సర్వే నంబర్‌లో గల 25.19 ఎకరాల ధనకుంట శిఖం ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని వచ్చిన ఫిర్యాదుతో దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి బుధవారం ఘటనా స్థలానికి వచ్చి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గత 60 సంవత్సరాల క్రితం నుండి ధనకుంట స్థితిగతులను చుట్టుప్రక్కల రైతులను ఆర్డీవో అడిగి తెలుసుకున్నారు. 14 సర్వే నెంబర్‌లో గల భూమిని ఇతరుల నుంచి డబ్బులు ఇచ్చి మా వారసులు గతంలోనే కొనుగోలు చేసారని ప్రస్తుతం పోజీషన్‌లో ఉన్న రైతులు ఆర్డీఓకు తెలిపారు. అదేవిధంగా 1966₹ 67 సంవత్సరంలో 14 సర్వే నంబర్‌లోని 25.19 ఎకరాలు ధనకుంట శిఖం భూమిగా రెవెన్యూ రికార్డులో నమోదై ఉందని, 1971–72 సంవత్సరం పహానీలో శిఖం పట్టాగా మారిందని తహసీల్దార్ ఆంజనేయులు ఆర్డీఓకు వివరించారు. భూమికి సంబంధించిన పట్టా పాసుపుస్తకాలతో పాటు మిగతా పేపర్లను తమకు ఇవ్వాలని, దీనిపై పూర్తి విచారణ ముగిసి జిల్లా కలెక్టర్ ఆదేశాలు వచ్చేంత వరకు ధనకుంట భూమిలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయరాదని ఆర్డీఓ రైతులకు సూచించారు. ఆయన వెంట రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫ్పా, ఇరిగేషన్ వర్క ఇన్స్పెక్టర్ కర్ణాకర్ తదితరులున్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



ఆలయ నిర్మాణానికి నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గరకనట్ తండాలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవం, ధ్వజస్తంభ నిర్మాణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని సూచించారు. గ్రామస్తులంతా కులాలకు, రాజకీయాలకు అతీతంగా ఐకమత్యంతో కలిసి గుడిని నిర్మించుకోవడం సంతోషకరమన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఆలయ నిర్మాణానికి రెండు లక్షల యాభైవేయిలను ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, హాలియా మార్కెట్ కమటీ వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్, నాయకులు గడ్డం సాగర్‌రెడ్డి, కైకా బిక్షా నాయక్, రంగసాయి నాయక్, బాలు నాయక్, లాలు నాయక్, కిషన్, రాములు, ముని నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దదేవులపల్లి రిజర్వాయర్ పరిశీలన

త్రిపురారం : వాటర్ ట్యాంక్ వరకు అమృత్ 2.0 పథకంలో భాగంగా నిర్మించే నూతన పైప్‌లైన్ కోసం బుధవారం పెద్దదేవులపల్లి రిజర్వాయర్ పరిసర ప్రాంతాన్ని పబ్లిక్ హెల్త్ ఎస్‌సీ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్న చెరువు వద్ద నుంచి ప్రస్తుతం సరఫరా అవుతున్న వాటర్ ట్యాంక్‌తో పాటుగా నూతన పైప్‌లైన్ నిర్మాణానికి అనుకూలంగా ఉండే ప్రాంతంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులో నీరు నిలువ, స్వచ్ఛతాలపై ఆరా తీశారు. మిర్యాలగూడ మున్సిపాలిటీకి మంచి నీరు అందించాలనే ఉద్దేశంతో అమృత్ 2.0 పథకానికి రూ. 92కోట్ల వ్యయంతో పైప్‌లైన్ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిసింది. కాగా ఇప్పటికే పెద్దదేవులపల్లి రిజర్వాయర్ నుంచి పైప్‌లైన్ ద్వారా మిర్యాలగూడ మున్సిపాలిటీకి మంచి నీటి సరఫరా కొనసాగుతుంది. కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపల్ డీఈ వెంకన్న, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న వెంకటేశ్వర్లు

హైడ్రా పేరుతో పేదల జీవితాలతో చెలగాటం



మాట్లాడుతున్న నోముల భగత్ యాదవ్

త్రిపురారం : రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, ప్రజలు భయంతో బతకాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయని ఉమ్మడి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అనుముల సుశీల నర్సింహా రెడ్డి ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రికార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కామర్ల జానయ్య, ప్రదాన కార్యదర్శి పావనగుండ్ల వెంకటాచారి, బైరం కృష్ణ, గుండెబోయిన వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ వెంకట్ రెడ్డి, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, సుశీల్ నాయక్, మడుపు వెంకటేశ్వర్లు, నగిరి శ్రీనివాస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయండి

వేములపల్లి : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేష్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ పోస్టర్ ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అ కార్యక్రమంలో కాట్రగడ్డ రాజగోపాల్‌రావు, శేఖర్, సైదులు, సందీప్, శ్రీధర్, రాము, నాగయ్య, వెంకటయ్య, చంటి, వేణు, సైదిరెడ్డి, ప్రభాకర్, నరేష్, శ్రీను, రాము, సైదులు, దుర్గాప్రసాద్, విక్రమ్ పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



కొండమల్లేపల్లి : దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



నాగార్జునసాగర్‌లో..

కొండమల్లేపల్లి : కశ్మీర్‌లో ఉగ్రదాడిని ఖండిస్తూ బుధవారం రాత్రి కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద బీజేవైఎం ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు చనగోని శివ, ఎండీ.జహీర్, నెల్లికంటి గోపి, గంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

మిర్యాలగూడ టౌన్ : కశ్మీర్‌పై పర్యాటకులపై ఇస్లామిక్ ఉగ్రవాదులు దాడి, కాల్పులకు నిరసనగా బుధవారం రాత్రి బీజేపీ , విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్‌లతో పాటు హిందూ సనాతన ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, రేపాల పురుషోత్తంరెడ్డి, బంటు సైదులు, నాగిరెడ్డి, రాజీరెడ్డి, సత్యప్రసాద్, అశోక్‌రెడ్డి, సరిత, శ్యాం, పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : కశ్మీర్‌లో టూరిస్టులపై ఉగ్రదాడికి నిరసనగా బుధవారం నందికొండ మున్సిపాలిటీ జేఏసీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ లోని ప్రధాన వీధిలో ఉగ్రవాదులకు శవయాత్ర నిర్వహించి అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రమేష్ జీ, నజీర్, కిషోర్, గణేష్, రంగరాజు, శంకర్, మున్నాభాయ్, యోహాను, రామస్వామి, సత్యనారాయణ, మంజుల జనార్దన్, రాము, రమణయ్య, నాగార్జున పాల్గొన్నారు.

మాడుగులపల్లి : కాశ్మీర్‌లోని పహాల్గంలో 26మంది పర్యాటకులపై పాకిస్తాన్‌కు చెందిన లష్కర్ ఉగ్రవాదులు చేసిన దాడిపై నిరసనగా బీజేపీ మండల అధ్యక్షుడు ఇటికాల జాన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు పాకిస్తాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బొమ్మకంటి నరసింహ, పల్నాటి రాంరెడ్డ, రాచకొండ దశరథ, వేముల లక్ష్మణ్, దాసరి యాదగిరి, దారమల్ల నాగరాజు, గురుస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, కడారి వెంకట్‌రెడ్డి, గంగరాజు, ప్రభాకర్‌గౌడ్, సైదులు, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గుర్రంపోడు : కశ్మీర్‌లో ఉగ్రదాడిలో అసువులు బాసిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కొప్పోలు గ్రామంలో గ్రామ యువత బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉగ్రవాద దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తేలుకుంట్ల రవికుమార్, రామకృష్ణ, మాగంటి కృష్ణ, లింగస్వామి, హరీష్, ప్రసాద్, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



కొండమల్లేపల్లి : బడిబాటలో పాల్గొన్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

కొండమల్లేపల్లి : ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం కొండమల్లేపల్లిలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న వసతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లెల జనార్దన్‌రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాసులు, జాన్‌నాయక్, శ్రీనివాసచారి, శివ ప్రసాద్‌రెడ్డి, సరస్వతి, నీరజ, శ్రీదేవి, నాగార్జున, బాలాజీ, బాబు, మధు, సైదులు, శ్రీధర్, ఆంజనేయులు, పద్మప్రియ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

కొండమల్లేపల్లి : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఈఓ నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6,7,8,9 తరగతుల విద్యార్థులకు ప్రొగ్రెస్ కార్డులు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లెల జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు, జాన్‌నాయక్, శ్రీనివాస చారి, శివ ప్రసాద్‌రెడ్డి, సరస్వతి, నీరజ, శ్రీదేవి, నాగార్జున, బాలాజి, బాబు, మధు, సైదులు, శ్రీధర్, ఆంజనేయులు, పద్మప్రియ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు

పెద్దవూర : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధిస్తు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని మండల విద్యాధికారి తరి రాములు అన్నారు. మండలంలోని వెల్మగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులకు ప్రొగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బాషిపాక లక్ష్మీసురేందర్, ఉపాధ్యాయులు మహ్మద్ రహీం, నామిరెడ్డి ప్రశాంతి, వెంకయ్య పాల్గొన్నారు.

పెద్దవూర : ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందుతుందని ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం టి. లక్ష్మీప్రభ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రొగ్రెస్ కార్డులను విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి పాఠశాలలను బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణను అడ్డుకున్న అధికారులు

గుర్రంపోడు : మండలంలోని తానేదార్‌పల్లి గ్రామంలో ఏఎమ్మార్పీ స్థలం ఆక్రమణ ప్రయత్నాన్ని బుధవారం రెవెన్యూ, ఏఎమ్మార్పీ అధికారులు అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 17లో గతంలో వంద ఎకరాలను ప్రభుత్వం ఏఎమ్మార్పీ కాల్వ భూమి కొరకు కొనుగోలు చేసింది. అందులో కాల్వ పక్కన 12ఎకరాల స్థలం తమదేనని, తమకు లీజు అగ్రిమెంట్ ఉందంటూ హైదరాబాద్ నుంచి వచ్చిన కొందరు భూమిని లెవల్ చేసి హద్దురాళ్లు పాతే ప్రయత్నం చేశారు. సమాచారం తెలుసుకున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఎండీ ఫరీదుద్దీన్, డీఈఈ పరమేశ్, ఏఈఈలు చంద్రకాంత్ రెడ్డి, శ్రీనివాసరావులు అక్కడకు చేరుకొని అడ్డుకొని యంత్రాలను పంపించి వేశారు. ఈ స్థలాన్ని గతంలో మార్కెట్ యార్డు కోసం గతంలో వ్యవసాయశాఖ వారు కోరగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి పంపించారు. ఆక్రమణనను అడ్డుకుంటున్న సమయంలో అధికారులకు హైదరాబాద్ నుంచి ఒక వ్యక్తి ఫోన్ చేసి భూమి తనదేనని, రేపు మంత్రితో ఫోన్ చేయిస్తానని చెప్పగా నీకు ఉన్న హక్కుల డాక్యుమెంట్లు తీసుకుని రావాలని అధికారులు తెలిపారు.

సార్వత్రిక సమ్మెకు కార్మికులు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

గుర్రంపోడు : బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై మే 20న 11 కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ కోరారు. బుధవారం సీఐటీయూ మండల సమావేశంలో మాట్లాడారు. మే1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. కేంద్రంలో అధికారంలో వచ్చిన నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు వనమాల కామేశ్వర్, సీఐటీయూ మండల కన్వీనర్ పి.సర్వయ్య, నాయకులు జాల యాదయ్య, అందుగుల నరేష్, రేపాక యాదమ్మ, భీమనపల్లి నాగమ్మ, శంకర్, రేపాక ఎల్లమ్మ, క్రాంతి కొండయ్య పాల్గొన్నారు.


మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీఓ రేఖల మమత


మిర్యాలగూడ టౌన్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు అనేది ఉంటుందని మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ రేఖల మమత, జిల్లా సాధికారిత కేంద్రం నుంచి ఫైనాన్సియల్ లిట్రసీ శ్రీదేవి అన్నారు. బుధవారం పట్టణంలోని సుందర్‌నగర్ మహిళా సాధికారితపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఆడ, మగ అనే తేడా లేకుండా ఇరువురిని సమానంగా చూడాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలను నిర్మూలించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. అమ్మాయికి 18ఏళ్లు, అబ్బాయికి 21ఏళ్లు నిండిన తరువాతనే వివాహం చేసుకోవాలన్నారు. పిల్లలకు ఏమైనా ఆపద ఉంటే 1098 నంబరుకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, అంగన్‌వాడీ టీచర్లు పల్లె పద్మ, శ్రీదేవి, సరిత, ఝాన్సీలతో పాటు హెల్పర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు



గుర్రంపోడు : ఉద్యోగ విరమణ సభలో మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

గుర్రంపోడు : ఉద్యోగికి ఉత్తమ సేవలతోనే గుర్తింపు వస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి బి.భిక్షపతి అన్నారు. బుధవారం మండలంలోని నడికూడ గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం క్షేత్రయ్య ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ విరమణ పొందిన క్షేత్రయ్య దంపతులను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఫణికుమార్, మేకల జాన్‌రెడ్డి రాష్ట్ర నాయకుడు కాశం నారాయణరెడ్డి, మండల పీఆర్‌టీయూ అధ్యక్ష కార్యదర్శులు ఎండీ గౌస్‌మొయినుద్దీన్, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



పెద్దవూర : రాందాసును సన్మానిస్తున్న హెచ్‌డబ్ల్యూఓలు

ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మానం

పెద్దవూర : మండల కేంద్రంలోని చలకుర్తి ప్రభుత్వ గిరిజన వసతి గృహంలో కమాటీగా పనిచేస్తున్న ధరావత్ రాందాసు ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. దీంతో పాఠశాలలు, వసతి గృహాలకు బుధవారం చివరి రోజు కావడంతో విద్యార్థులు, హెచ్‌డబ్ల్యూఓల ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాందాసు–విజయ దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎం బాలోజీ, హెచ్‌డబ్ల్యూఓలు బాలకృష్ణ, సుధాకర్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

భూ భారతి చట్టంపై రేపు అవగాహన సదస్సు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఎస్వీ గార్డెన్‌లో శుక్రవారం భూ భారతి చట్టం–2025పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ హరిబాబు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో పాటు ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం గ్రామంలో అర్హులైనపేదలకు 60మందికి స్థలాలు, పట్టాలను ఇవ్వనున్నట్లు తెలిపారు.

అవగాహన సదస్సును విజయవంతం చేయాలి

వేములపల్లి : సల్కునూరు ఎక్స్‌రోడ్డు వద్ద శుక్రవారం భూ భారతి చట్టంపై నిర్వహించనున్న అవగాహన సదస్సును విజయవంతం చేయాలని తహసీల్దార్ పుష్పలత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, మండల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సుకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరువుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, డీటీ కోటేశ్వరి, ఏ కిషన్ నాయక్, ఆర్ఐలు మహేందర్‌రెడ్డి, స్పందన, వైద్యాధికారి సుచరిత, ఏపీఎం నిజాముద్దిన్, ఏపీవో మీరాజొద్దిన్, ఏఈవో నితిన్ పాల్గొన్నారు.